జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
సోమవారం, డిసెంబర్ 8, 2025 పేజీలు: 5





## ఆర్థిక సాయం అందజేత




2లో

# ఓటర్ల వేటలో అభ్యర్థులు

## ఓటర్ల కోసం మొదలైన రాజకీయ వేట

**దామరగిద్ద డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండటంతో ఆదివారం దామరగిద్ద మండల వ్యాప్తంగా రాజకీయ సందడి ఒక్కసారిగా పెరిగింది. ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు వివిధ పార్టీల అభ్యర్థులు నాయకులు వ్యూహాత్మకంగా ముందడుగు వేస్తున్నారు. ఇంటింటా ప్రచారం సమావేశాలు విందులు హామీలతో పోలింగ్‌బూత్‌ల చుట్టూ రాజకీయ వేట మొదలైంది. గ్రామాలన్నింటిలోనూ అభ్యర్థుల మధ్య పోటీ తారస్థాయికి చేరింది. మిత్రబృందాలు యువజన నేతల సహాయంతో సోషల్ మీడియా ప్రచారం వీడియో సందేశాలు విస్తృతంగా సాగుతున్నాయి. ప్రతి ఓటు కీలకం కానున్న నేపథ్యంలో ఓటర్లను ఆకట్టుకునేలా

-మిగతా 2లో..



కాంగ్రెస్ పార్టీ మద్దతు దారుల

# ఏకగ్రీవం

-అయిజ మండలంలో పలు గ్రామాల్లో సర్పంచులు ఉప సర్పంచి ఏకగ్రీవ ఎన్నిక



3

## పాన్ మసాలా పరిశ్రమపై కొత్త చట్టం తెస్తున్న కేంద్రం

-ఉత్పత్తిపై కాకుండా యంత్రాల సామర్థ్యం
-ఆధారంగా పన్ను విధింపు
-నిబంధనలు ఉల్లంఘిస్తే ఐదేళ్ల జైలుశిక్ష




**కొల్లాపూర్ డిసెంబర్ 2 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్రంలో గుట్కా పాన్ పరాక్ దర్జా సిగరెట్ ఇలాంటి చెడు వ్యసనాలకు మండలాలో జిల్లాలలో రాష్ట్రాలలో బానిసలుగా మారుతున్న యువతరానికి ప్రభుత్వాలు కొత్త నిబంధనలు తీసుకొస్తున్నాయి. భారీ జరిమానాలు జైలు శిక్షలుసిగరెట్లపై కూడా సెస్సు విధానంలో కీలక మార్పులకు సన్నాహాలుదేశంలో పెద్దగా నియంత్రణ లేని గుట్కా పాన్ మసాలా పరిశ్రమను కట్టడి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక కీలక చట్టాన్ని తీసుకురాబోతోంది హెల్త్ సెక్యూరిటీ టు నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్ 2025 పేరుతో రూపొందించిన ఈ బిల్లును ఆర్థిక మంత్రి

-మిగతా 2లో..

# పాన్ మసాలా పరిశ్రమపై కొత్త చట్టం తెస్తున్న కేంద్రం

నిర్మలా సీతారామన్ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నారు. ఈ కొత్త చట్టం ప్రకారం గుట్కా పాన్ మసాలా వంటి పొగాకు ఉత్పత్తులపై పన్ను విధించే విధానం పూర్తిగా మారనుంది ఇప్పటివరకు తుది ఉత్పత్తి ఆధారంగా పన్ను విధిస్తుండగా ఇకపై వాటి తయారీకి ఉపయోగించే యంత్రాల ఉత్పత్తి సామర్థ్యం ఆధారంగా ప్రత్యేక సెస్సు విధించనున్నారు చేతితో తయారుచేసే యూనిట్లకు కూడా ప్రతినెలా తప్పనిసరిగా నిర్దిష్ట మొత్తంలో సెస్సు చెల్లించాల్సి ఉంటుంది. నిబంధనలు కఠినతరం

ఈ కొత్త విధానంలో ఉత్పత్తి ఎంత జరిగిందనే దానితో సంబంధం లేకుండా ప్రతి నెలా తయారీదారులు సెస్సు చెల్లించాలి ఒకవేళ యంత్రాలు లేదా యూనిట్ 15 రోజులకు మించి పనిచేయకపోతే మాత్రమే మినహాయింపు లభిస్తుంది ప్రతి తయారీదారు తప్పనిసరిగా ప్రభుత్వంతో రిజిస్టర్ చేసుకోవాలి నెలవారీ రిటర్న్లు దాఖలు చేయాలి అధికారులు ఎప్పుడైనా తనిఖీలు విచారణ ఆడిట్ చేసేందుకు వీలు కల్పించాలి ఈ నిబంధనల ఉల్లంఘనకు ఐదేళ్ల వరకు జైలు శిక్ష భారీ జరిమానాలు విధించేలా బిల్లులో ప్రతిపాదనలు ఉన్నాయి అవసరమైతే సెస్సును రెట్టింపు చేసే అధికారాన్ని కూడా ప్రభుత్వం తన వద్దే ఉంచుకో నందు

ధరలపై ప్రభావం ఉండదు

మరోవైపు సిగరెట్లపై ఉన్న జీఎస్టీ పరిహార సెస్సును కూడా కేంద్ర ఎక్సైజ్ చట్టం పరిధిలోకి మారుస్తూ మరో బిల్లును ప్రభుత్వం ప్రవేశపెడుతోంది అయితే ఈ మార్పుల వల్ల గుట్కా పాన్ మసాలా లేదా సిగరెట్ల ధరలపై వినియోగదారులపై ఎలాంటి అదనపు భారం పడదని అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న పన్ను రేట్లలో ఎటువంటి మార్పు ఉండదని కేవలం పన్నుల వసూలు విధానాన్ని క్రమబద్ధీకరించి పారదర్శకత పెంచడమే లక్ష్యమని ప్రభుత్వాల సమాచారం ఉంది అని పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులు వివరించారు.

# చౌదర్పల్లిలో కాంగ్రెస్ శక్తి ప్రదర్శన

### అభివృద్ధి హామీలతో ఎన్నికల జోష్

### – కత్తెర గుర్తుకు మద్దతు కోరిన మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ పిలుపు



మహబూబ్ నగర్, డిసెంబర్ 7 ( ప్రజా జ్యోతి ) చౌదర్పల్లి గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచార సమావేశంలో కాంగ్రెస్ పార్టీ శక్తి ప్రదర్శించింది. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు ప్రజలకు నిజమైన నమ్మకంగా మారాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఇంటికి లబ్ధి చేరడం కాంగ్రెస్ సంకల్పబలం, బాధ్యతాయుత పరిపాలనకు నిదర్శనమని తెలిపారు. చౌదర్పల్లి గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధిని ప్రభుత్వం ప్రాధాన్యంగా తీసుకుంటుందని, ప్రజలు కోరుకున్న పనులు త్వరగా నెరవేరేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి ప్రయాణం కొనసాగాలంటే కత్తెర గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి రంగయ్యను గెలిపించాలని ప్రజానీకానికి పిలుపునిచ్చారు. గత పాలనలో జరిగిన నిర్లక్ష్యం, అభివృద్ధి ఆగిపోయిన సందర్భాలను గుర్తుచేస్తూ ఇకపై గ్రామం వెనుకపడే పరిస్థితి రానీయొద్దని అన్నారు. అవసరమైన సహాయాలు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ద్వారా సమృద్ధిగా అందుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, గ్రంథాలయ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత

**అడ్డాకుల. డిసెంబర్ 7 ( ప్రజాజ్యోతి )**

అడ్డాకుల మండలం కందూరు గ్రామానికి చెందిన పొన్నకంటి శ్రీకృతి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కందూర్ రమేష్ మృతికి సంతాపం తెలుపుతూ స్థానిక బిఆర్ఎస్ నాయకులు ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోకల శ్రీనివాస రెడ్డి, విలేజ్ ప్రెసిడెంట్ కదిరి శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ అభ్యర్థి బజార్ లక్ష్మీ నాగరాజు, బొక్కలి తిరుపతయ్య యాదవ్, కదిరి చెన్నయ్య, గౌరీదేవిపల్లి శాంతయ్య పాల్గొన్నారు

# ఓటర్ల వేటలో అభ్యర్థులు

కొత్త కొత్త పద్ధతులు అనుసరిస్తున్నారు. కొన్ని చోట్ల కుటుంబాలు కూడళ్ల వద్ద తీవ్ర చర్చలు సాగుతుండగా మరికొన్ని గ్రామాల్లో అభివృద్ధి పనుల హామీలతో ప్రజలను మెప్పించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. రాజకీయ హామీల వర్షం కురుస్తున్న ఈ సమయంలో గ్రామాభివృద్ధికి నిజంగా ఉపయోగపడే నిర్ణయం తీసుకోవాలని అవగాహన కలిగిన ఓటర్లు భావిస్తున్నారు. మరొకవైపు ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో ఎన్నికల అధికారులు కూడా అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఎక్కడైనా నియమావళి ఉల్లంఘన జరిగితే తక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. మొత్తంగా మండలంలో ఎన్నికల వేడి రోజు రోజుకి పెరుగుతుండగా ఓటర్ల తీర్పు కోసం రాజకీయ వేట కొనసాగుతోంది.

## నర్వ మండలంలో బీజేపీలోకి భారీ చేరిక



**నర్వ డిసెంబర్ 7 ప్రజా జ్యోతి**

నర్వ మండలం ఉండేకొడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ, బి ఆర్ ఎస్ పార్టీ నుండి 38 మంది కార్యకర్తలు బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీ అజిత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ డాక్టర్ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి చేతులమీదుగా కాషాయం కండువా వేసుకొన్నారు.

ఇట్టి కార్యక్రమంలో ఉండేకొడ్ మాజి సర్పంచ్ శ్రీ జగన్నాధం ,మాజీ ఎంపీటీసీ శ్రీ నీరజ్ గారు,శ్రీ గోపాల్ రెడ్డి ,రాంపురం నర్సిమ్మ భూత్ అధ్యక్షులు రమేష్ మరియు బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తండాకు సేవ చేసే అవకాశం కల్పించండి



## సర్పంచ్ అభ్యర్థి రంజిత్‌నాయక్

**జడ్చర్ల, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి)**

నస్రులాబాద్ తండా గ్రామ పంచాయతీ అభివృద్ధి వైపు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న ప్రజల ఆశలుకు స్పష్టమైన దిశను చూపించేందుకు తాను సమగ్ర ప్రణాళికతో ముందు కొచ్చానని సర్పంచ్ పదవికి పోటీచేస్తున్న రంజిత్‌నాయక్ స్పష్టం చేశారు. గ్రామంలో శనివారం నిర్వహించిన భారీ ప్రజా సంగమం ఒక్కక్షణం కూడా కదలకుండా ప్రజలతో కిటకిటలాడింది. సభకు విచ్చేసిన మహిళలు, యువత,వృద్ధులు అన్ని వర్గాల ప్రజలు రంజిత్‌నాయక్‌కు మద్దతు తెలుపుతున్నారు. గ్రామంలో ఉన్న సమస్యలపై మమేకమై, వారితోపాటు నడిచే నాయకత్వం కావాలనే ఆశతో ప్రజలు సభలో భారీగా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రజలను ఉద్దేశించి రంజిత్‌నాయక్ మాట్లాడుతూ ఈతండాలో ప్రతి సమస్యపై మీత కలిసి నిలబడటం నా ధర్మంగా భావించాను సర్పంచ్‌గా అవకాశం ఇస్తే అదే ధర్మాన్ని మరింత పెద్ద బాధ్యతగా భావించి అభివృద్ధి పనులను వేగంగా ముందుకు తీసుకుపోతా అని తెలిపారు. గత పదేళు గా గ్రామం ఎదుర్కొంటున్న పాడుపడి, వర్షాకాలలో కాలుష్యానికి దారితీసిన డ్రైనేజీ సమస్యలు, వేసవికాలంలో తీవ్రతరమయే తాగునీటి కొరత, చాలాచోట్ల వీధిలైట్ల లోపం వంటి అంశాలు ప్రజల రోజువారీ జీవనంలో పెద్ద ఇబ్బందులుగా మారాయని తెలిపారు. ఇన్ని సంవత్సరాలుగా అధికారంలో ఉన్నవారు గ్రామ అభివృద్ధి గురించే మాట్లాడారు. కానీ అమలు మాత్రం ఎక్కడా కనిపించలేదు. ప్రజలు ఎదుర్కొంటున్న చిన్న సమస్యలకూ పెద్ద తీవ్రత ఉన్నదని అర్థం చేసుకోని పాలన వల్లే ఈరోజు గ్రామం వెనుకబడి ఉందని రంజిత్‌నాయక్ విమర్శించారు. ప్రతి వార్డు సమస్యను చిన్నదిగా చూడకుండా ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేసే ముఖ్యాంశంగా ప్రాతినధ్యం వహించిన విషయాన్ని గుర్తు చేశారు. తనను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడుపుతానన్నారు.


# కాంగ్రెస్ పార్టీ మద్దతు దారుల ఏకగ్రీవం

**-అయిజ మండలంలో గుడిదొడ్డి,రాజాపురం, కుర్వపల్లి,జడదొడ్డి ,కిష్ట పురం,గ్రామాల్లో సర్పంచులు టిటి దొడ్డి ఉప సర్పంచి ఏకగ్రీవ ఎన్నిక**

**-శాలువాతో సత్కరించి అభినందించిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్**







**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 07:**

గద్వాల జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలుగా జరుగునై ఉండగా మొదటి విడత ఈనెల 11 వ తారీకు రెండవ విడత 14 వ తారీకు మూడవ విడత 17వ తారీకున ఉండగా ఈ ఎన్నికల సందర్భంగా గ్రామాలలో ప్రజలు గ్రామాన్ని అభివృద్ధి చేసే నాయకుడిని గ్రామమంత ఏకమై ఒక వ్యక్తిని ఎన్నుకొని ఏకగ్రీవం చేయడం జరిగింది.మాకు గ్రామాన్ని అభివృద్ధి ఏ నాయకుడైతే చేస్తాడో ముందుగానే గ్రామాలలో సర్పంచ్లకు గ్రామమంతా ఒకటై ఒక మంచి వ్యక్తిని ఎన్నుకొని గ్రామాలలో ఏకగ్రీవం చేయడం జరిగింది.ఐజ మండలంలో గ్రామ సర్పంచులుగా ఏకగ్రీవమైన గ్రామాలు గుడి దొడ్డి,జాడదొడ్డి, రాజాపురం,వెంకటాపురం, కిష్టాపురం,కురువపల్లి, టీటీ దొడ్డి ఉపసర్పంచ్ గా,ఏకగ్రీవం కావడంతో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ. సంపత్ కుమార్ పూలమాలతో సత్కరించడం జరిగింది. అనంతరం సంపత్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గత రెండు సంవత్సరంలో చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అయినటువంటి ఇందిరమ్మ ఇండ్లు ఉచిత కరెంటు,గ్యాస్,సబ్సిడీ, రైతు బీమా,రైతు భరోసా ఉచిత బస్సు రేషన్ కార్డులు లాంటి మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందుతున్నాయి అని తెలిపారు.అలంపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి కోసం వేణు సోంపురం చిన్న తాండ్రపాడు వరకు బిటి రోడ్డు నిర్మాణం కొరకు ప్రత్యేక జీవో తీసుకొచ్చామని దానితోపాటు ఉండవల్లి మండలం కంచిపాడు గ్రామంలో ఒక ప్రభుత్వ పాఠశాలకు కోటి రూపాయలు మంజూరు చేయించడం తన స్వగ్రామమైన చిన్నతండ్రపాడు గ్రామంలో ఉన్న పాఠశాలకి కోటి రూపాయలు మంజూరు చేయించడం అంతేకాకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలు నియోజకవర్గంలో ఇంకా అనేక చోట్ల బీటీ రోడ్లు సిసి రోడ్లు అంగన్వాడీ బిల్డింగులు గ్రామపంచాయతీ భవనాలు లాంటి వివిధ రకాల అభివృద్ధి పనులు జరుగుతూ ఉన్నాయని దురదృష్టవశాత్తు నేను ఓడిపోయినప్పటికీ నా అలంపూర్ ప్రజలను ఏనాడు ఓడిపోనివ్వనని సంపత్ కుమార్ మాట్లాడారు.గ్రామాలకు అభివృద్ధిని దూరం చేసుకోకూడదని చెప్పారు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిన అభ్యర్థులు గెలుపొందితే ఆ గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి మరిన్ని నిధులు తీసుకొస్తానని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం తాను కృషి చేసి విద్య వ్యవస్థను అట్టడుగు స్థాయి వాళ్లకు కూడా అందాలని ఆనాడు డిగ్రీ కళాశాలను ఏడు రెసిడెన్షియల్ స్కూళ్లను బీసీ హాస్టల్ ని తీసుకురావడం జరిగిందని విద్యావ్యవస్థను పటిష్టం చేయడానికి చదువుకున్నవాడిగా నేను చాలా కృషి చేశానని ఇంకా చేస్తాను అని సంపత్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప ఐజా మండల అధ్యక్షుడు కురువ జయన్న,మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి,కాంగ్రెస్ పార్టీ నాయకుడు సంకపురం రాముడు,మద్దిలేటి, దేవేంద్ర ,తదితరులు ఉన్నారు





## రంగాపూర్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా ఎం సుజాత బాల్య

**ఒక్క మారు సర్పంచ్ గా అవకాశం కల్పించండి**

**రంగాపూర్ సర్పంచ్ అభ్యర్థి ఎం సుజాత పాల్య నాయక్**





**నాగర్ కర్నూల్ డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

రంగాపూర్ గ్రామ సర్పంచ్ గా ఒక్క మారు ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే, గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని సర్పంచ్ అభ్యర్థి ఏం సుజాత బాలయ్య నాయక్ పేర్కొన్నారు ఈ సందర్భంగా అభ్యర్థి ఎం సుజాత బాలయ్య నాయక్ మాట్లాడుతూ రంగాపూర్ గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఆమె వివరించారు. గ్రామంలో పారిశుద్ధ్యపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రంగాపూర్ గ్రామ ప్రజలు ఆశీర్వదించే గెలిపిస్తే ప్రభుత్వ పరంగా అందే సంక్షేమ ఫలాలను అర్హులైన పేద ప్రజలకు అందించే విధంగా తమ ప్రయత్నాలు కొనసాగిస్తామన్నారు. అదేవిధంగా అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ సహాయ సహకారాలతో రంగాపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని సర్పంచ్ అభ్యర్థి ఎం సుజాత బాల్య నాయక్ స్పష్టం చేశారు. అభ్యర్థి వెంట తండావాసులు నాయకులు తదితరులు ఉన్నారు,


## బాపన్ పల్లి ఉపసర్పంచ్‌గా ఊరబాయి అంజప్ప ఏకగ్రీవ ఎన్నిక



**దామరగిద్ద డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి):** దామరగిద్ద మండల పరిధిలోని బాపన్ పల్లి గ్రామానికి చెందిన ఊరబాయి అంజప్ప అతి తక్కువ సమయంలోనే గ్రామ ప్రజలలో మంచి గుర్తింపును సంపాదించుకున్నారు. స్థానిక పంచాయతీ ఎన్నికలలో ఆయన ఏకగ్రీవంగా ఉపసర్పంచ్‌గా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన ఆయనకు మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి ఆశీస్సులు మద్దతు లభించాయి. ప్రజల విశ్వాసాన్ని పొందిన అంజప్ప విజయం గ్రామంలో ఉత్సాహాన్ని నింపిందని స్థానికులు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రాధాన్యంగా చేపడతానని ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఊరబాయి అంజప్ప తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు యువకులు ప్రజలు పాల్గొన్నారు.

## కత్తెర గుర్తుకు మద్దతే గ్రామ అభివృద్ధికి బాట

**– ఇంటింటికి స్వతంత్ర అభ్యర్థి మంగమ్మ ప్రచారం**



**మహబూబ్ నగర్, డిసెంబర్ 8 ( ప్రజా జ్యోతి ):**

ౖ గ్రామ పంచాయతీ ఎన్నికల వాతావరణం గ్రామాల్లో వేడెక్కుతోంది. ఇదే క్రమంలో ఇప్పలపల్లి గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి కే. మంగమ్మ ప్రచారాన్ని మరింత వేగవంతం చేశారు. ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబ సభ్యుడిని కలుసుకుంటూ ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులతో మాట్లాడిన మంగమ్మ, వారి సమస్యలు, అవసరాలు, అభ్యర్థనలు నేరుగా తెలుసుకుంటున్నట్లు తెలిపారు. "గ్రామ అభివృద్ధి కోసం పారదర్శకతతో పనిచేస్తాను. ప్రజల నమ్మకం నా బలం" అని ఆమె అన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని గ్రామ ప్రజలను కోరిన ఆమె, అభివృద్ధి పనులకు ఎవరి అండ, మద్దతు అవసరమైనా తీసుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువతతో ప్రత్యేకంగా మాట్లాడి అభివృద్ధి దిశగా కలిసి ప్రయాణిద్దామని పిలుపునిచ్చారు. గ్రామంలో ఎన్నికల వేడి కొనసాగుతున్న నేపథ్యంలో మంగమ్మ ప్రచారం గ్రామ ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

## ఉంగరం గుర్తుకు మద్దతే సమగ్ర అభివృద్ధికి నాంది

**– మాచన్ పల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం వేగం**

**మహబూబ్ నగర్, డిసెంబర్ 8 ( ప్రజా జ్యోతి ):**

రానున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మాచన్ పల్లి గ్రామంలో రాజకీయ వేడి పెరుగుతోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వెంకటయ్య ప్రచారాన్ని మరింత బలపరిచారు. గ్రామంలోని ప్రధాన వీధుల నుంచి చివరి గల్లి వరకు ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకుంటూ తన ఎన్నికల కార్యక్రమాన్ని కొనసాగించారు.గ్రామస్తులతో మాట్లాడిన వెంకటయ్య, వారి సమస్యలు, అవసరాలు, అభివృద్ధి అవసరాలను ఓపికగా విన్నారు. తాగునీరు, రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని భరోసా ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం పారదర్శకంగా, బాధ్యతగా పని చేస్తానని ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి విజయం సాధింపజేయాలి అంటూ గ్రామ ప్రజలను కోరిన వెంకటయ్య, సమిష్టి కృషితో గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ప్రచార కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు పాల్గొని వెంకటయ్యకు తమ మద్దతు ప్రకటించారు.



# ఇప్పలపల్లిలో ఉంగరం సునామీ- ప్రజల్లో నాగమణి ప్రభంజనం

### స్వతంత్ర అభ్యర్థి ప్రత్యేక శైలి ప్రచారమే ఆకర్షణ

**మహబూబ్ నగర్, డిసెంబర్ 8 ( ప్రజా జ్యోతి ):**
ఇప్పుడు ఇప్పలపల్లి గ్రామంలో ఎన్నికల రంగంలో కొత్త ఆసక్తి రేకెత్తుతోంది. స్వతంత్ర అభ్యర్థి నాగమణి ఉంగరం గుర్తుతో ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తోంది. గ్రామంలోని ప్రతి వీధిని సందర్శిస్తూ ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకోవడం ఆమె ప్రచారానికి ప్రత్యేకతను తెచ్చింది. ప్రముఖంగా, నాగమణి ఇతర అభ్యర్థుల్లా వాగ్దానాలకే పరిమితం కాకుండా, ప్రజలు చెప్పిన సమస్యలను వెంటనే నమోదు చేసుకోవడం, వాటికి సాధ్యమైన పరిష్కారాలు సూచించడం గ్రామ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతోంది. తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, మహిళల భద్రత, యువత ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై ఆమె ప్రజలతో సమగ్రంగా చర్చించడం ఎన్నికల్లో కొత్త పంథాను చూపిస్తోంది.

నాగమణి ప్రచారాన్ని గ్రామ పెద్దలు, మహిళలు, యువత విస్తృతంగా స్వీకరిస్తున్నారు. ప్రజల్లో ఆమె ప్రచారం చర్చనీయాంశంగా మారింది. గ్రామాభివృద్ధి కోసం ప్రజలతో మమేకమై పని చేస్తానని నాగమణి హామీ



ఇచ్చారు. ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఆమె కోరగా, గ్రామంలో ఈ ప్రచారం మరింత వేడి పెంచుతోంది.

# వర్ధ నాగమ్మ కుటుంబానికి పరామర్శ

### ఏపీ మిథున్ రెడ్డి సానుభూతి



**మహబూబ్ నగర్ డిసెంబర్ 07 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వీరన్నపేట వీరభద్ర కాలనీలో నివసించిన బిఆర్ఎస్ నాయకుడు వర్ధ భాస్కర్ తల్లి వర్ధ నాగమ్మ ఇటీవల మరణించగా, ఈ వార్త తెలుసుకున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆముదాలపాడు మిథున్ రెడ్డి ఆమె కుటుంబసభ్యులను పరామర్శించారు. వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడిన మిథున్ రెడ్డి, నాగమ్మ మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని, కుటుంబానికి పార్టీ తరఫున పూర్తి సహకారం ఉంటుందని హామీ తెలిపారు. స్థానిక నేతలు, కార్యకర్తలు కూడా ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపి మిథున్ రెడ్డితో కలిసి సంతాపం తెలియజేశారు.

# టీవీ రిమోట్‌కు మీ ఓటు ధర్మాపురం అభివృద్ధి దిశగా కాంగ్రెస్ అడుగులు

### మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్

**మహబూబ్ నగర్ డిసెంబర్ 07 ( ప్రజా జ్యోతి బ్యూరో)**
మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని ధర్మాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఓటరు బాధ్యతగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

గత పాలకులు గ్రామ అభివృద్ధిపై నిర్లక్ష్యం వహించారని పేర్కొంటూ, ఇకపై గ్రామ ప్రయోజనాల కోసం సమగ్ర ప్రణాళికతో ముందుకు రావాల్సిన సమయం వచ్చిందని తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బి. రాజు గౌడ్ నాయకత్వాన్ని ప్రశంసించిన ఆయన, మాట ఇచ్చి నిలబడే నాయకుడు రాజు గౌడ్ మాత్రమేనని, గ్రామ అభివృద్ధిపై ఆయనకున్న నిబద్ధత వల్లే కాంగ్రెస్ పార్టీ ఆయనకు అవకాశం ఇచ్చిందని అన్నారు. ధర్మాపురం అభివృద్ధికి అవసరమైన సహాయాలు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి వద్ద నుంచి సమృద్ధిగా లభిస్తాయనే విశ్వాసం వ్యక్తం చేశారు.



గ్రామ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బి. రాజు గౌడ్‌ను విజయం సాధింపజేసి, టీవీ రిమోట్ గుర్తుకు తమ అమూల్యమైన ఓటు నమోదు చేయాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, గ్రంథాలయ కమిటీ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, సిరాజ్ ఖాద్రి, ఫయాజ్‌తో పాటు గ్రామ పెద్దలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాంచంద్రపురంలో కాంగ్రెస్ అలజడి

### నర్సింహాలు ప్రచారానికి ప్రజాదరణ

### – ప్రజల మద్దతుతో వేగం పెంచుకున్న ఎన్నికల సందడి



**మహబూబ్ నగర్, డిసెంబర్ 7 ( ప్రజా జ్యోతి )**
గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వై. నర్సింహాలు రాంచంద్రపురం గ్రామంలో ప్రచారాన్ని మరింత వేగవంతం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలుసుకున్న నర్సింహాలు వారి సమస్యలు, అవసరాలు నేరుగా తెలుసుకున్నారు. గతంలో గ్రామం ఎదురు చూసిన అభివృద్ధి లోపాలను గుర్తుచేసిన ఆయన, అవే తప్పులు తిరిగి జరగకుండా పారదర్శకంగా, పక్కా ప్రణాళికతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల బలోపేతం, యువత అవకాశాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.
ప్రచారంలో స్థానిక పెద్దలు, యువత భాగస్వామ్యం కావడంతో గ్రామంలో ఎన్నికల సందడి మరింత పెరిగింది. పలుచోట్ల గ్రామ ప్రజలు నర్సింహాలను ఆత్మీయంగా ఆహ్వానించి తమ అభిప్రాయాలు, సమస్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.రాంచంద్రపురంలో ఎన్నికల వాతావరణం వేడెక్కిన నేపథ్యంలో నర్సింహులు ప్రచారం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

# కోటకదిర అభివృద్ధి కోసం కాంగ్రెస్‌కు ఒక్కటై మద్దతివ్వండి

### నాయకుల పిలుపు

**మహబూబ్ నగర్ డిసెంబర్ 07 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
కోటకదిర గ్రామంలో ఎన్నికల ప్రచారం వేడెక్కుతోంది. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలను ఉద్దేశించి మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామ సమగ్ర అభివృద్ధికి ఐక్యత మరియు సరైన నాయకత్వం అవసరమని అన్నారు.కత్తెర గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు జగదీశ్వర్ రెడ్డి కి విజయం సాధింపజేయాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉందని, ముఖ్యంగా మౌలిక వసతుల అభివృద్ధికి ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు.గ్రామ ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండే నాయకుడు జిల్లా గ్రంథాలయ చైర్మన్ నర్సింహా అన్న సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. సమస్యలు నేరుగా చెప్పుకోగల వాతావరణం కాంగ్రెస్ పాలనలో



మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు మహిళలకు స్వయం ఉపాధి రుణాలు,ఇందిరమ్మ ఇండ్లు,తెల్ల రేషన్ కార్డులు,మహిళలకు ఉచిత బస్ ప్రయాణం,సమగ్ర సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు. వీటిని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, వినోద్ కుమార్, సిరాజ్ ఖాద్రి, గ్రామ పెద్దలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# దామరగిద్దలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం

### – 7వ వార్డ్ వార్డ్ మెంబర్ అభ్యర్థి వి స్వరూప

దామరగిద్ద డిసెంబర్ 7(ప్రజాజ్యోతి):దామరగిద్ద మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అద్దన్ కనికి రెడ్డి 7వ వార్డ్ వార్డ్ మెంబర్ అభ్యర్థి వి స్వరూప ఆదివారం ఎన్నికల ప్రచారాన్ని ఘనంగా ప్రారంభించారు. మండల కేంద్రంలోని వీధుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలతో మమేకమయ్యారు. గ్రామాభివృద్ధి తాగునీరు రహదారులు డ్రైనేజీ వీధిదీపాలు సంక్షేమ ఫలాలు ప్రతివారికి అందేలా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ కార్యకర్తలు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థులకు మద్దతు తెలిపారు.

# భూమి నేల నన్ను పెంచింది గ్రామం నన్ను మనిషిని చేసింది

**-పెద్దలు ఇచ్చిన ఆశీర్వాదం యువత ఇచ్చిన శక్తి**
**-మహిళలు ఇచ్చిన ధైర్యం మీ అందరి కోసం గ్రామ అభివృద్ధి వైపు**
**-రైతుల ప్రక్షాళ రుణమాఫీ పోరాటం**
**-ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు అందే వరకు**
**-ప్రాణ ప్రాణ త్యాగానికైనా సిద్ధం**
**-గ్రామంలో యువతకు ఉపాధి లేక వలసలు**
**-పక్షవాతం లేకుండా పాదదర్శకంగా ప్రజల ముందే నిర్ణయాలు**
**-సర్పంచు కుర్చీలో కూర్చోవడం కాదు**
**-గ్రామ అభివృద్ధి సేవ చేయడమే నా లక్ష్యం**
**-మల్లేశ్వరం గ్రామ ప్రజలు బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి**
**-పోతుల శారద భర్త వెంకటేశ్వర్లు.**




కొల్లాపూర్ డిసెంబర్ 7 ప్రజా జ్యోతి

భూమి నేల నన్ను పెంచింది ఈ గ్రామం నన్ను మనిషిని చేసింది పెద్దలు ఇచ్చిన ఆశీర్వాదం యువత ఇచ్చిన శక్తి మహిళలు ఇచ్చిన ధైర్యం మీ అందరి సేవ కోసం ముందుకు రావాలని నిర్ణయించుకున్నాను మల్లేశ్వరం గ్రామం సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న మీ పోతుల శారద భర్త పోతుల వెంకటేశ్వర్లు పెంట్లవెల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు. మన గ్రామం అభివృద్ధి దిశగా అడుగులు వేయాలి సేవ చేయాలన్న నిబద్ధతతో మన గ్రామ భవిష్యత్తు కోసం పనిచేయాలన్న తపనతో ఈ పదవికి పోటీ. గ్రామ అభివృద్ధికి ప్రధాన లక్ష్యంగా ఎజెండా. గ్రామంలో ప్రతి ఇంటికి 24 గంటలు కరెంటు త్రాగునీరు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాను భూగర్భ జలాలను రక్షించే విధముగా పనిచేస్తాను గ్రామంలో కొత్త మోటర్లు వార్డులకు కొత్త పైప్ లైన్లు బలోపేతం చేసి శాశ్వత పరిష్కారం తీసుకొస్తాను. గ్రామంలో రోడ్లు డ్రైనే జీ వీధిలైట్లు ప్రతి వీధికి కాలువల సమస్యలు ఎప్పటికైనా మళ్లీ రాకుండా పక్కా డ్రైనేజీ పనులు చేస్తాను. పేదలకు ప్రభుత్వ పథకాల కొరకు ప్రజల పక్షాన పోరాటం చేసి గ్రామ అభివృద్ధి లబ్ది పొందే అంతవరకు గ్రామంలో నిధుల విషయములో ప్రతి ఇంటికి ప్రజల వద్దకు వాలంటరీల ద్వారా పథకాల సమాచారం అందిస్తాను మహిళా సంఘాలకు రుణాలు శిక్షణ స్వయం ఉపాధి కార్యక్రమాలు ఏర్పాటు మహిళల కోసం సురక్షిత వాతావరణ కట్టడం నా కర్తవ్యం ప్రభుత్వంపై పోరాటం చేస్తాను. రైతులకు సాగునీరు సులభంగా అందేలా చెరువులో పునరుద్ధరణ కాలువల నిర్మాణం బోర్ల మరమ్మతు గ్రామంలో అభివృద్ధిగా ప్రజల తరఫున రాష్ట్ర ప్రభుత్వాన్ని మెడలు వంచి గ్రామ అభివృద్ధికి పాటు పడతాను ప్రజల పక్షాన నిలబడి సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా ప్రాణ త్యాగానికైనా వెనుకాడను. మల్లేశ్వరం గ్రామం కొరకు మా మామ క్రీస్తు శేషులు మాజీ సర్పంచ్ మరియు ఎంపీటీసీ పోతుల తెరిపాలు గ్రామ అభివృద్ధి కొరకు చివరికి నక్సలైట్ల చేతులలో గ్రామం కొరకు ప్రాణ త్యాగాలు చేశారు. గ్రామంలో ఆయన హాయములో జరిగిన అభివృద్ధి ఉన్నది తప్ప కొత్తగా అభివృద్ధి జరిగింది ఏమీ లేదు. మల్లేశ్వరం గ్రామంలో విద్యాపరంగా విద్యాభవనాలు కట్టించారు అంగన్వాడి కేంద్రాలు కట్టించారు బడులు గుడులు ఇలా ఎన్నో ప్రభుత్వ పరంగా సంక్షేమ పథకాలు గ్రామ అభివృద్ధికి తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేశారు. మళ్లీ ఆయన అడుగుజాడల్లోనే నేను గ్రామాన్ని బలోపేతంగా ముందుకు కొనసాగిస్తాను బడుగు బలహీన వర్గాల పేద పిల్లలకు విద్యకు ప్రత్యేకమైన శ్రద్ధ స్కూల్ విద్యలకు డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు అందే విధంగా గ్రామానికి కృషి చేస్తాను. యువతకు అభివృద్ధి ఉపాధి మార్గదర్శకం కల్పించే విధంగా మన గ్రామంలో ప్రతి యువకునికి ఉపాధి అందే విధముగా మన గ్రామ చివరలో ఐకాన్ బ్రిడ్జి రావడం బ్రిడ్జికి సమీపంలో మన గ్రామం ఉండడం ఇక్కడ జీవనాధారం లేక ఉపాధి లేక యువతకు పరిశ్రమలు ఫ్యాక్టరీలు తెచ్చే విధంగా గ్రామం నుంచి ప్రజల తరపున ప్రభుత్వం పైన కొట్లాడడానికి నేను సిద్ధం. అదేవిధంగా యువశక్తి క్రీడా మైదాన అభివృద్ధి యువత కంప్యూటర్స్ ట్రైనింగ్ ఉద్యోగ అవకాశ సమాచార కేంద్రంలో ఏర్పాటుకు నాణ్యతమైన ప్రధానిత కొరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని మెడలు వంచి గ్రామ అభివృద్ధి కొరకు ముందు ఉంటాను. గ్రామంలో ప్రతి వార్డులో ఆరోగ్య సేవలు గ్రామ శుభ్రత క్యాంపులు డాక్టర్ సంరక్షణ తల్లి బిడ్డల కోసం ఆరోగ్య కార్యక్రమాలను మన గ్రామంలో ప్రభుత్వం చర్యలు తీసుకునే విధంగా పోరాటాలు చేస్తాను ప్రతి వీధిని శుభ్రంగా ఉండే పరిరక్షణ సౌరక్షణ చర్యలు ప్రతిరోజు నిత్యం ఉండే విధంగా వృద్ధులకు ప్రత్యేక సేవలు వృద్ధులు వారికి ప్రత్యేక ఆరోగ్య కార్డులు మెడిసిన్ హెల్త్ పెన్షన్స్ సంబంధిత సమస్యలకు తక్షణమే పరిష్కారం కొరకు వృద్ధుల ముందర ఉండి రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేయడానికి నేను సిద్ధం మీరు ఓటు వేయడానికి సిద్ధమా అభివృద్ధి బంగారు బాట. ఓటు మీది అభివృద్ధి నాది గ్రామంలో శాంతి ఐక్యత పాదదర్శక పాలన గ్రామంలో ఏ పార్టీకి చెందిన వారైనా సరే నేను వాళ్లను ఒకేలా సమానంగా చూసుకుంటాను ఏ పక్షవాతం లేకుండా పాదదర్శకంగా ప్రజల ముందే నిర్ణయాలు. అందరి సమక్షంలోనే నిర్ణయాలు పబ్లిక్ మీటింగ్లు పెట్టి గ్రామ అభివృద్ధి ఎలా ముందుకు వెళ్లాలో గ్రామ యువకుల ప్రజల అభిప్రాయ మేరకే ముందుకు కొనసాగుతారు. నా హామీ.నానిబద్ధత సర్పంచ్ కుర్చీలో కూర్చోవడం కాదు గ్రామ అభివృద్ధి సేవ చేయడం నా లక్ష్యం నా గమ్యం. మల్లేశ్వరం గ్రామంలో 10 సంవత్సరాలు పదవి లేకపోయినా ప్రజల పక్షాన ఉండి ప్రజల సమస్యల






పైన పోరాటం నిరంతరం ప్రజలకు న్యాయం జరిగే విధంగా పోరాటం చేసిన తప్ప.కులమత విభేదాలు లేకుండా అందరినీ మా ఇంటి సభ్యులుగా సమానత్వం గా చూసాము తప్ప. మానవత్వాలు దెబ్బతిని విధంగా ఎవరిని చూడలేదని ఎక్కడైనా నాకు తెలిసి తెలియక పొరపాట్లుగా నేను చేసి ఉంటే నన్ను క్షమించండి. మళ్లీ మీరు అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి జిల్లాలోనే మొదటి స్థానంగా నిలిచే బాధ్యత నాదిగా ఉంటుందని మాట ఇస్తున్నాను మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తు పైన వేసి నన్ను గెలిపిస్తారని గ్రామ ప్రజలకు మీ పాదాల ముందు నా శిరసా ఉంచి మొక్కుకుంటున్నాను.

# కొత్త తండాకు కొత్త దిశ అభివృద్ధి పయనం మొదలుపెడుతా

## సర్పంచ్ అభ్యర్థి వి రమేష్ నాయక్

జడ్చర్ల, డిసెంబర్ 07, ప్రజా జ్యోతి

జడ్చర్ల మండలంలోని కొత్త తండా గ్రామపంచాయతీని అభివృద్ధి దిశగా మలచేందుకు తాను పూర్తిస్థాయి సంకల్పంతో పోటీ చేస్తున్నానని సర్పంచ్ అభ్యర్థి వి రమేష్ నాయక్ వెల్లడించారు. గ్రాంధీయంగా నిర్వహించిన ప్రజా సంగమంలో ఆయన పాల్గొని, గ్రామస్థులతో నేరుగా మమేకమయ్యారు. గ్రామ ప్రజల ఆదరణ, వారి గట్టి విశ్వాసం తనకు శక్తి, ధైర్యాన్ని ఇస్తుందని అభిమానం వ్యక్తం చేస్తూ, “సర్పంచ్‌గా ఒక్క అవకాశం ఇవ్వండి%ూ% కొత్త తండా అభివృద్ధి కథను కొత్తగా రాస్తా” అని ఆయన ప్రకటించారు.

రమేష్ నాయక్ మాట్లాడుతూనే, గ్రామ ప్రజల్లో ఉన్న సమస్యల జాబితాను స్పష్టంగా చెబుతూ, గత పదేళ్లుగా గ్రామీయ చైతన్యాన్ని పెంపొందించడానికి తాను చేసిన కృషిని వివరించారు. రహదారుల దారుణ స్థితి, ఎక్కడ చూసినా నిలిచిపోయే డ్రైనేజీ నీరు, వేసవిలో తీవ్రంగా ఇబ్బంది పెట్టిన తాగునీటి కొరత, రాత్రివేళల్లో వెలగని వీధి దీపాలు ఇవన్నీ కొత్త తండా రోజువారీ జీవనాన్ని బాధిస్తున్న సమస్యలు అని గుర్తుచేశారు.

“ప్రతి సమస్యను ప్రజల జీవన ప్రమాణాన్ని ప్రభావితం చేసే అత్యంత ముఖ్యం అంశంగా భావించాను. ప్రతి వార్డు నుంచి వచ్చిన చిన్న విజ్ఞప్తినైనా పెద్ద సమస్యలాగే తీసుకుని, సంబంధిత అధికారులను కలుసుకుని పరిష్కారాల కోసం నిరంతరం కృషి చేశాను” అని రమేష్ నాయక్ తెలిపారు. ఇంతకాలం అధికారంలో ఉన్న నాయకులు అభివృద్ధి పేరుతో మాటలు మాత్రమే ఇచ్చారని, కానీ ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు మాత్రం అలాగే మిగిలిపోయాయని ఆయన విమర్శించారు.



అభివృద్ధికి స్పష్టమైన దిశను చూపుతూ, గెలిచిన మొదటి రోజు నుంచే పని ప్రారంభిస్తానని భరోసా ఇచ్చారు.

“ప్రతి వార్డులో కనబడే మార్పు%ూ% అభివృద్ధి పనులకు ప్రాధాన్యత%ూ% పారదర్శక పాలన%ూ% ప్రజలతో ప్రతిరోజూ మమేకం %–% ఇవే నా పాలన సూత్రాలు” అని రమేష్ నాయక్ చెప్పారు. కొత్త తండా గ్రామాన్ని తాగునీటి సమస్యలేని గ్రామంగా, శుభ్రతకు ఆదర్శంగా, రహదారులు మెరుగుపరచిన మండలంలో ముందంజలో ఉండే పంచాయతీగా మార్చడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాల కోసం ప్రత్యేక ప్రణాళికలు, మహిళల ఆత్మనిర్భరతకు స్థిరమైన సహకారం అందిస్తానని కూడా హామీ ఇచ్చారు. “కొత్త తండా మారాలంటే%ూ% అభివృద్ధి రావాలంటే%ూ% మీ ఒక్క ఓటు మా గ్రామ భవిష్యత్తును నిర్ణయిస్తుంది,” అంటూ వి రమేష్ నాయక్ ప్రజలను కోరుకున్నారు.

గ్రామంలో ఆయన మాటలు ప్రజల్లో విస్తృత చర్చలకు దారితీయగా, రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో కొత్త తండా ప్రజాభిప్రాయాన్ని ఆయన వైపు తిప్పేలా కనిపిస్తున్నట్టు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# పోతన్ పల్లిలో ఖాదర్ ప్రచార వేగం

### యువత నుంచి మహిళల దాకా మద్దతు వెల్లువ



**మహబూబ్ నగర్, డిసెంబర్ 8 ( ప్రజా జ్యోతి )**

పోతన్ పల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఖాదర్ ప్రచారం జోరు పెంచుకున్నారు. ఉదయం ప్రారంభమైన ఇంటింటి ప్రచారం సాయంత్రం వరకు కొనసాగుతూ గ్రామం మొత్తం ఎన్నికల సందడి నింపింది. ప్రజలను కలుసుకుంటూ గ్రామ అభివృద్ధిపై తన ప్రణాళికలను ఖాదర్ వివరించారు. తాగునీటి సమస్యలు పరిష్కారం, డ్రైనేజ్ పనుల విస్తరణ, రోడ్ల మరమ్మతులు, క్రీడా వసతుల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రచారంలో గ్రామ యువత పెద్ద ఎత్తున పాల్గొంటూ ఖాదర్‌కు మద్దతుగా ముందంజలో నడవడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. మహిళలు, పెద్దలు కూడా ఆయన అభ్యర్థిత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ అండగా నిలుస్తామని ప్రకటించారు.

ప్రచారం సాగిన ప్రతి చోట ప్రజల్లో ఉత్సాహం కనపడుతుండగా, ఖాదర్ ప్రభావం గ్రామంలో పెరుగుతోందన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.